తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
12 ఆగస్టు 2025






# వర్షంతో ఇక్కట్లు

- ఒకే రోజూ రెండు నాలా ప్రమాదాలు
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు
- పొంగిపొర్లిన మల్కంచెరువు
- ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోపై పర్యవేక్షణ కరువు
- ప్రస్తుతం బిక్కుబిక్కుమంటున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు

## నాలాలు, చెరువులు భయపెడుతున్నాయి

**హైదరాబాద్, (జనంసాక్షి)** :ంగ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా నాలాలు, చెరువులు ప్రమాదకరంగా మారాయి. ఒకే రోజు రెండు నాలా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. యాకుత్‌పురా రైల్వే స్టేషన్ సమీపంలోని వరద కాలువలో గౌస్ అనే యువకుడు కొట్టుకుపోగా, స్థానికులు, హైడ్రా సిబ్బంది సకాలంలో రక్షించారు. అదే రోజు ఎల్బీనగర్‌లోని టీకేఆర్ కమాన్ వద్ద ఓపెన్ నాలాలో ఫుడ్ డెలివరీ బాయ్ బైక్‌తో సహా పడిపోయాడు. స్థానికుల సహాయంతో అతను ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

ఈ ఘటనలతో పాటు, మల్కంచెరువు పొంగిపొర్లడంతో షేక్‌పేట చౌరస్తా వరకు వరద నీరు చేరి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. గ్రేటర్‌లోని అనేక చెరువులు నిండుకుండలా మారి, లోతట్టు ప్రాంతాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. సరూర్‌నగర్ పెద్ద చెరువు, కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు, లింగంపల్లిలోని గోపి చెరువు, నల్లగండ్ల, ఫాక్స్ సాగర్ చెరువులు ఇప్పటికే ప్రమాదకర స్థితిలో ఉన్నాయి.



జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, వాతావరణ సూచనలకు అనుగుణంగా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదు. వర్షాకాలం ముందు చెరువుల పరిరక్షణ, అలుగు తొలగింపు, స్లూయిజ్ గేట్ల మరమ్మతు వంటి పనులు చేపట్టాల్సి ఉన్నా, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా, చెరువుల్లో వరద నీరు సక్రమంగా బయటకు వెళ్లడం లేదు.

గతంలో ప్రతి చెరువుకు ఒక పర్యవేక్షణ అధికారిని నియమించినప్పటికీ, ప్రస్తుతం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోపై సరైన పర్యవేక్షణ లేదు. లేక్ విభాగంలో ఇంజనీర్ల మధ్య సమన్వయ లోపం, సీనియర్ ఇంజనీర్ స్థాయి అధికారి లేకపోవడం వంటి సమస్యలు చెరువుల పరిరక్షణను దెబ్బతీస్తున్నాయి.

స్థానికులు జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు వెంటనే అప్రమత్తమై, చెరువుల నీటి మట్టాలను తనిఖీ చేసి, వరద నీటిని సాఫీగా దిగువకు పంపే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రమాదాల నివారణకు చెరువుల సమీపంలోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



### భారీవర్షాలతో హైదరాబాద్

## నగరవాసులు జాగ్రత్త

హైదరాబాద్ నగరానికి వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ నాలుగు రోజులు (ఆగష్టు 12,13,14,15 తేదీలలో ) సాయంత్రం సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని మరియు రానున్న కాలంలో కూడా అడపాదపా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది, ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందించడానికి %+ఎవీజ% , పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, హైడ్రా, విద్యుత్ అధికారులు,వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయి, ప్రజలు ఎవ్వరికి వాళ్ళ ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలి, వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. మీ వాహనాలు సరైన కండిషన్ లో ఉన్నాయో లేదా సరి చూసుకోండి, వర్షం నీళ్లు నిలిచి ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి, వాహనాలను నడిపే సహస ప్రయత్నాలు చేయవద్దు, పడే వర్షం భారీ వర్షంగా మారితే మాత్రం ఎక్కడ ఉన్నారో అక్కడే సురక్షిత ప్రాంతంలో ఉండాలి. గాలి అతివేగంగా వీస్తున్నప్పుడు సురక్షిత ప్రాంతానికి వెళ్ళండి, ఎట్టి పరిస్థితులలో చెట్ల కింద నిలబడవద్దు, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దు. రోడ్ల పక్కన ఉండే ఇతర ఎలాంటి వైర్లను తాకవద్దు. డ్రైనేజీ గుంతల వద్ద జాగ్రత్త వహించాలి. చిన్న పిల్లలను బయటకు పంపించవద్దు, ఆహార పదార్థాలను నిలువ చేసుకోండి, తాగునీరు, పాలు, కూరగాయలు నిలువ ఉంచుకోండి, వర్షం నీరు నిలుస్తే దోమలు, ఇతర క్రిమికీటలు చేరుతాయి, అనారోగ్యపాలవుతారు, ఎప్పటికప్పుడు ఇండ్లలో వర్షం నీరు నిలువకుండా జాగ్రత్త వహించండి. వాహనాలు నడిపించేవారు, పాదచారులు జాగ్రత్తలు పాటించండి, పిడుగులు పడే అవకాశం కూడా ఉండొచ్చు, వర్షం తగ్గేవరకూ సురక్షితం ప్రాంతంలో ఉండండి, విద్యుత్ సరఫరా హెచ్చు తగ్గులు అయ్యే అవకాశం ఉంటుంది. బయట ఎక్కడ కూడా కరెంట్ స్తంబాలు, వైర్లు తాకరాదు, ఇంట్లో కూడా విద్యుత్ సరఫరా హెచ్చు తగ్గులుగా అనిపిస్తే మెయిన్ స్విచ్ బంద్ చేసి ఉంచండి. మొబైల్ ఛార్జింగ్ పూర్తిగా నింపి ఉంచుకోండి, అనుకోని ప్రమాదాలు ఎదురైనా, అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనా పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లకు సమాచారం అందించండి. మీ అపప్రమత్త మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
ఫౌండర్, ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్,

# ఉప్పల్ తిప్పల్ తీరినట్టే

- సీఎం, మంత్రి ఆదేశాలతో అర్ధరాత్రినే ప్రారంభమైన పనులు
- ఫలించిన పరమేశ్వర్ రెడ్డి కృషి



**ఉప్పల్ ఆగస్టు 13 (జనంసాక్షి):** ఉప్పల్‌లో రోడ్డు తిప్పల్ తీరనుంది.ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రోడ్డు సమస్యకు చెక్ పడనుంది. రోడ్డు నిర్మాణం, గుంతల పూడ్చివేత పనుల ప్రారంభంతో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి.దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతోనే సాధ్యమైంది.అని సమస్యను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించడంలో ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఫలితంగానే సాధ్యమైంది. అని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.పనులు పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి.ఉప్పల్ లో ప్రధాన రహదారిపై చేపట్టిన పనులను ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.

# భూదాన్ కాలనీలో నాళా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- గ్యారల శ్రీనివాస్ గౌడ్



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 (జనంసాక్షి):** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు భూదాన్ కాలనీలో వర్షం పడినప్పుడల్లా డ్రైనేజీ నీరు పొంగిపొర్లి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యతో విసిగిపోయిన కాలనీ వాసులు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్‌ను కలసి తమ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికుల విన్నపంపై స్పందించిన శ్రీనివాస్ గౌడ్, వారితో కలిసి భూదాన్ కాలనీని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేను సంప్రదించి, నాళా సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీ వాసులు ఈ సందర్భంగా, ప్రజా సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ సహాయం అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూదాన్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ షేక్ లాల్ మొహమ్మద్, జాయింట్ సెక్రెటరీ నిరంజన్ వలి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సేవతోనే తృప్తి : అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ సేవా కార్యక్రమాల పరంపర లో భాగంగా తన నివాసంలో బుధవారం రోజు శామీర్ పేట్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడు తు..త్వరలో అఫ్జల్ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పా రు. ఆ తదుపరి మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరింప చేయనున్నట్లు అఫ్జల్ ఖాన్ తెలిపారు. సమాజంలో అందరు సేవా భావం తో, మానవీయ కోణం లో జీవితం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు , మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు సూచించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 13 (జనంసాక్షి):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, విద్యుత్, రెవెన్యూ, ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగానే వివిధ విభాగాల అధికారులతో బుధవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వార్డు కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది వర్షాల నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్ నాయక్ , శానిటైజర్ డిఈ చందన , వాటర్ వర్క్ మేనేజర్, సత్యనారాయణ , ఏఈ రాజ్ కుమార్ , హైడ్రా మార్షల్ వీరేందర్, ఎంటమాలజీ సూపర్వైజర్ మహేందర్ , అజయ్ , ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు, బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుంకు, శేఖర్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బైరాన్ ఖాన్, జాఫర్ గూడ చెరువులను కబ్జాదారుల నుంచి రక్షించాలి : సిపిఎం

- తహసిల్దార్‌కు ఫిర్యాదు, అక్రమ నిర్మాణాలు తొలగించాలని డిమాండ్



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 13 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బైరాన్ ఖాన్ చెరువు, జాఫర్ గూడ చెరువులను కబ్జాదారుల నుంచి రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, ఇనాం గూడ రెవిన్యూ పరిధిలోని బైరాన్ ఖాన్ చెరువు విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని ఉండి ఎప్పుడూ నీటితో నిండిపోతుందన్నారు. అయితే, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొంతమంది రాజకీయ నాయకులు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ లో ఇండ్లు, ఫామ్ హౌస్‌లు, వే బ్రిడ్జ్ వంటి భారీ నిర్మాణాలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో మండలంలోని అనేక చెరువులు, వాగులు కబ్జాలకు గురవుతున్నాయని ఆయన ఆరోపించారు. వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జాఫర్ గూడ చెరువు ఎఫ్టిఎల్‌లో నోవా ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం భారీగా అక్రమ నిర్మాణాలు చేపట్టి, కంపౌండ్ వాల్ వేసిందని, తొలగించమని చెప్పిన ఇరిగేషన్ అధికారులను బెదిరించి, కేసులు పెట్టించి భయపెట్టే ప్రయత్నం చేసిందని మండల సిపిఎం నాయకులు ఆరోపించారు. అధికారులు కేవలం కొంతమేర కూల్చినట్టే చేసి కేసు పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.చెరువులు, కుంటలు కబ్జాలకు గురి కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే కబ్జాదారులు మరింత రెచ్చిపోతారని సిపిఎం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వరకాల ముత్యాలు, గుండె శివకుమార్, చిత్ర శివ, సూర్య పాల్గొన్నారు.

# యాచారంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**యాచారం, ఆగస్టు 13 (జనంసాక్షి):** యాచారం మండల కేంద్రంలో దేశ స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే బీరప్ప ఆధ్వర్యంలో బుధవారం యాచారం మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.బస్ స్టాండ్ నుండి యాచారం కేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా నినాదంతో విద్యార్థులు ఘనమైన ర్యాలీ నిర్వహించారన్నారు. అలాగే విద్యార్థుల చేతుల్లో ఎగిసే త్రివర్ణ పతాకాలు, నినాదాలతో మార్మోగాయి. ఈ ర్యాలీ దేశభక్తి జ్వాలను ప్రతి హృదయంలో రగిలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, దేశ సర్వాంగ అభివృద్ధికి ప్రతి పౌరుడూ తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే దేశమంటే భూమి మాత్రమే కాదు, ఆ భూమిపై నడిచే ప్రతి హృదయం అని విద్యార్థుల ఉత్సాహం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు తాండ్ర రవీందర్, పగడాల శ్రీశైలం, గోగికర్ రమేష్ , పుప్పాల శాంతి కుమార్ , రాయకంటి విజయ్ కుమార్ పల్లపు నరేష్ మాధం జంగయ్య, పత్తి రాజు, గౌర లక్ష్మణ్, కొండాపురం నాగరాజు, సంగెమ్ శ్రీనాథ్, నాయిని పాండు రంగా రెడ్డి, నారిమల్ల రమేష్, వంగూరి సాయి, , నితిన్‌తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరువులు అందుబాటులో ఉంచండి

- యూరియా డిఏపి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న అధికారులు
- స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లాలో యూరియా, డిఏపి కొరత,ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. సిఎంఎస్, పిఏసిఎస్‌లలో ఎరువులు అందుబాటులో ఉంచాలి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి రైతు సంఘం, సిపిఎం నాయకులు మెమోరాండం సమర్పించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ కి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మదులపల్లి సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, బృందం కలిసి రైతులకు ఎరువులు యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలనీ, యూరియా డిఏపి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే అనేకసార్లు వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ కి ఎరువుల కొరత ఉండకుండా చూడాలని ఫిర్యాదు చేసిన, ప్రభుత్వం చెప్పిన దాన్ని భేతాగారు చేస్తూ పిఏసిఎస్ మరియు సిఎంఎస్ ఆఫీసులలో యూరియా డిఏపి ఇతర ఎరువులు అందుబాటులో ఉంచకుండా బ్లాక్ మార్కెట్కు తరలిస్తు వ్యాపారవేత్తల దగ్గర డబ్బులకు కక్కుతి పడుతున్న ఎక్కువ ధరలకు అమ్ముతున్న అధికారులపై వ్యాపార వేత్తలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు అన్ని దుకాణాలలో షాపులలో విక్రయించాలని, ఎక్కువ రేటుకు అమ్ముతున్న బ్లాక్ మార్కెట్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం, సిపిఎం జిల్లా కమిటీ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈకార్యక్రమంలో రైతు సంఘం, సిపిఎం జిల్లా నాయకులు సుదర్శన్ నవీన్ కుమార్, లక్ష్మయ్య శ్రీనివాస్, లాలయ్య రవికుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

# సి-4 ఐఆర్ తెలంగాణ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ అభ్యర్థులకు 100 శాతం ప్లేస్‌మెంట్

**ఖైరతాబాద్, ఆగస్ట్ 13 (జనంసాక్షి) :** సెంటర్ ఫర్‌ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్(సి-4 ఐఆర్ తెలంగాణ) ద్వారా మార్గదర్శక లైఫ్ సైన్సెస్ స్కిల్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి అమలు చేయడం ద్వారా భారత దేశపు లైఫ్ సైన్సెస్ ఉద్యోగుల భవిష్యత్తును రూపొందించడంలో తెలంగాణ అతి పెద్ద ముందడుగు వేసింది. మొట్ట మొదటి సారిగా ప్రారంభించిన, వినూత్నమైన ఈ కార్యక్రమం పరివర్తన ఫలితాలను అందించింది, ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులందరికీ పూర్తి సమయం లేదా ఇంటర్న్‌షిప్ బాధ్యతలలో 100 శాతం ప్లేస్‌మెంట్‌ను సాధించింది. సాయి లైఫ్ సైన్సెస్, అరాజెన్ లైఫ్ సైన్సెస్, సింజీన్, ఆరిజీన్, థర్మోఫిషర్ సైంటిఫిక్, న్యూఆటమ్ ల్యాబ్స్ వంటి అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ కంపెనీల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్యోగుల పరివర్తనలో సరికొత్త జాతీయ ప్రమాణాన్ని ఏర్పాటు చేసింది. తరగతి గది అభ్యాసాన్ని పరిశ్రమ అవసరాలతో ఎలా సజావుగా అనుసంధానించవచ్చో చూపిన ఈ పైలట్ ప్రోగ్రామ్ విస్తృత స్థాయి వ్యక్తిగత అనుసంధానత ద్వారా కేవలం 45 రోజుల్లో 40 కళాశాలల్లో 2 వేల మందికి పైగా విద్యార్థులను ఇంటెన్సివ్ ఇన్-పర్సన్ ఎంగేజ్ మెంట్ ద్వారా చేరుకుంది. 1,500 మందికి పైగా దరఖాస్తుదారులతో కూడిన పోటీ బృందం నుండి, 140 మంది విద్యార్థులను పరిశ్రమ పరిశీలించిన అంచనా, ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా జాగ్రత్తగా ఎంపిక చేశారు. ఈ విద్యార్థులు 64 గంటల కేంద్రీ కృత సాంకేతిక శిక్షణ, 40 గంటల సాఫ్ట్ స్కిల్స్ డెవలప్‌మెంట్ శిక్షణను పొందారు. దీనికి అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఐసిటి ముంబై, నిపర్,




హైదరాబాద్ విశ్వ విద్యాలయం వంటి ప్రతిష్టాత్మక విద్యాసం స్థల నిపుణుల నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభు త్వ పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి డి.శ్రీధర్ బాబు ,తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఐఏఎస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈఓ, సి-4 ఐఆర్ తెలంగాణ హెడ్ శక్తి నాగప్పన్ పాల్గొని మాట్లాడారు.

# అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**బోడుప్పల్ ఆగస్ట్ 13 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అత్యవసర సమావేశం మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల ఏర్పాటు అత్యవసర సేవలకై కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించండి పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వర్రావు...రానున్న 72 గంటలు భారీ వర్షం ఉన్నందున ప్రజలకు ఏ సమస్య రాకుండా ఉండేందుకు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ టిఎస్విఎన్ త్రిల్లేశ్వర్ రావు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మేడ్చల్-మల్కాజ్గిరి గారి ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుద్ధ్య నిర్వాహణ డ్రైనేజి సమస్యలు, నీరు నిల్వకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, ట్రాఫిక్ సమస్య, ఎలక్ట్రిసిటి నిర్వాహణ, గుంతలను పూడ్చుట, త్రాగునీరు, రోడ్డు పక్కన గుంతలు పూడ్చు ట, వంట సమస్యలు చర్యకు వచ్చినట్లు తెలిపారు. 24గంటలు 3 షిఫ్ట వారిగా అధికారులకు, సిబ్బందికి విధులు కేటాయించినట్లు తెలిపారు. అత్యవ సరసేవలకై కంట్రోల్ రూమ్ నెంబర్లు 900113667, 18004257577 సంప్రదించాలని కోరారు. ప్రజలకు ఏ సమస్య రాకుండా సిద్దంగా ఉన్నామని ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లను ప్రజలు



త్వరగా ఖాళీ చేయాలని కోరారు. అత్యవసర నిమిత్తము మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా, ఇరిగేషన్ డిప్యూటి ఇఇ చెన్నకేశవరెడ్డి, ఎ.ఇ రమేష్, రోడ్లు, భవనాల శాఖ నేషనల్ హైవే డిప్యూటి ఇఇ బి.సరిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్, మేడిప్లి ఎన్హెచ్ఐ గోవింద్ర రెడ్డి, టిజిఎస్పిడిసిఎల్ ఎఇలు ప్రదీప్ కుమార్, హరినాథ్, నగరపాలక సంస్థ అధికారులు డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్‌గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, ఎస్ఐ ప్రవీణ్కుమార్, పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు ముఖ్యమంత్రి దుండిగల్ మున్సిపాలిటీ నిధులు కేటాయించడంహర్షనీయం

- కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ ఆగస్టు 13 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీకి మౌలిక సదుపాయాల కోసం 78 కోట్ల 34 లక్షలు నిధులు కేటాయించడం హర్షనీయమని కుతుబుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు సుదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదుండిగల్ మున్సిపాలిటీ లోని గత కొని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని విధంగా బిఆర్ఎస్ పార్టీ పరిపాలించారు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అదేవిందంగా నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీలో ప్రతి బస్తిలకి మౌలిక సదుపాయాలకు నిధులు మంజురవటం దుండిగల్ మున్సిపాలిటీ ప్రజలకు ఒక గొప్ప వరం అని నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి , మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- కూనంనేని సాంబశివరావు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** ఈనెల 20వ తేదీ నుండి కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర మహాసభలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలకు 33 జిల్లాల నుండి దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు తరలిరానున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే చర్చల్లో పార్టీ నిర్మాణంతో పాటు ప్రజా సమస్యల పై పోరాడే విధానాన్ని తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శిలు ,శ్రీనివాస్ నాయకులు యాదయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో భారీ వర్షం

- అతలాకుతలమైన రహదారులు



**మొయినాబాద్ ఆగస్టు 13 (జనంసాక్షి):** భారీ వర్షం భీభత్సం సృష్టించింది. బుధవారం మండల, మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురియడంతో ప్రజలు, వాహనాదారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రహదారులు వరద నీటితో నిండి కుంటల్లా తలపించాయి. హైదరాబాద్-బీజాపూర్ రహదారి ఎన్కెపల్లి చౌరస్తా సమీపంలో, హిమాయత్ నగర్ చౌరస్తా ఉడిపి హెరీటల్ ముందు వరద నిరుభారీగా చేరి వాహనాదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. హిమాయత్ నగర్ చౌరస్తాలో వరద నీరు హెరీటల్స్, పండ్ల దుకాణాల ముందు చేరి రహదారి జలమయమైంది. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వర్షం కురవడంతో ఈదురు గాలులు లేక పోవడంతో ఎలాంటి విద్యుత్ అంతరాయం,ఎక్కడ చెట్లు నెలకొరగడం జరగలేదు.

## కాంగ్రెస్ పార్టీని వీడిన పవన్ కుమార్ రెడ్డి



**కేశంపేట్, ఆగస్టు 13 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చె ందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలసాని పవన్ కు మార్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. గ్రామ ంలో సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పార్టీ పటిష్ట త కోసం కృషి చేసిన పవన్ కుమార్ రెడ్డి పార్టీని వీడటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో తనకు తగిన ప్రాధా న్యత లభించకపోవడంతోనే పార్టీని వీడుతున్నట్టు పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

## హెచ్చరిక.. 72 గంటలు భారీ వర్షాలు

- నగరాన్ని కాపాడేందుకు యంత్రాంగం సిద్ధం
- ప్రజల భద్రతే ప్రాధాన్యం: కమిషనర్ ఏ.శైలజ
- పోలీసు, రెవెన్యూ, విద్యుత్, వైద్య బృందాలు రెడీ
- నీటి ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**బోడుప్పల్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** నగరంలో రాబోయే 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర చర్యలకు సిద్ధమైంది. బుధవారం కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ ఏ. శైలజ అధ్యక్షతన పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. “వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగం సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితోపాటు పోలీసు, వైద్య, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నీటి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం, ప్రమాద ప్రాంతాల గుర్తింపు, రక్షణ బృందాల సిద్ధం వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.

## డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ



**హయత్ నగర్, ఆగస్టు 13 (జనంసాక్షి):** హయ త్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలం గాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, అ మ్మకం, సరఫరా వంటి అంశాలకు వ్యతిరేకంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, కళాశాల పరిధిలో ఎవరైనా వాటిని వినియోగిస్తు న్నట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిలో మహిళలు ముందు ఉండాలి

• పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల



**దోమ ఆగస్ట్ 13 (జనంసాక్షి):** స్వయం ఉపాధి లోను మహిళా మణులు ముందు ఉండాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం దోమ మండలం బడేంపల్లి లో పేపర్ ప్లేట్స్ గ్లాసుల తయారీ మిషన్ ను అయన ప్రారంభం చేసారు. ఈ సందర్బంగా యజమానురాలు జ్యోతితో మాట్లాడారు.మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన సహాయంతో ప్రస్తుతం యూనిట్ మంజూరి వచ్చింది జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ సుజనా దామోదర్ రెడ్డి,మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి,మాజీ సోసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం,కొప్పుల కౌసిక్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,బీఆరెస్ నాయకులుశశి,సంతోష్,మైనొద్దీన్,నర్సింలు,భోజ్యమహేష్, పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో మండల నాయకులు



**దోమ ఆగస్ట్ 13 (జనంసాక్షి):** బిఆర్ఎస్ యూత్ దోమ మండల అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి నిశ్చితార్థం వేడుకల్లో దోమ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కే.రాజిరెడ్డి,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసునం శ్రీనివాస్ రెడ్డి, డప్పు రమేష్, మైనొద్దీన్, రిపోర్టార్ శివ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్ అడ్వాన్స్ టెక్నాలజీ వచ్చినా...
### తప్పని ఇబ్బందులు



**ఉప్పల్ ఆగస్టు 13 (జనంసాక్షి):** ఉప్పల్లోని తపాలాశాఖలో ఆధుని క సాంకేతిక పరిజ్ఞానం అందు బాటు లోకి వచ్చినా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. గత 15 రోజులు గా ఈ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్టర్ పోస్టులు వెళ్లకపోవడం, లావాదేవీలు జరగకపోవడం వంటి సమస్యలతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు త్వరగా స్పందించి ఈ సమస్యను పరిష్కరించా లని ప్రజలు కోరుతున్నారు.



**కాప్రా (జనంసాక్షి) :** సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ లోని చక్రిపురం కాలనీకి చెందిన అనిత కుమారుడు సాయి నెల వయసులోనే నిమోనియాతో తీవ్ర అస్వస్థతకు గురవడంతో, సీఎం రిలీఫ్ ఫండ్ కోసందరఖాస్తు చేశారు.రూ.72,000 సాయం మంజూరు కావడంతో, ఆ చెక్కును జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొంటర్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ ప్రశంసనీయమని, ఈ సహాయం పేద కుటుంబాలకు నిజమైన వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నాయకులు శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్

• తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి విద్య చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి
• క్రమశిక్షణను విద్యార్థులు అలామర్చుకోవాలి..



**మొయినాబాద్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** ఉన్నత విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని మంచి క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అభ్యసించినప్పుడే మీ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకుంటారని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అమ్దాపూర్ చౌరస్తాలోని భాస్కర ఇంజనీరింగ్ కళాశాల.. జె బి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ లో నూతనంగా చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఆ విద్యాసంస్థల కార్యదర్శి జే వి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎన్.ఆర్ ఆడిటోరియంలో జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కృష్ణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో బంగారు భవిష్యత్తు ఉందన్నారు. క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను సక్రమంగా అలమరచుకున్నప్పుడే మంచి మంచి ఉద్యోగాలు లభిస్తాయని సూచించారు. కష్టపడితే ఎంతో సుఖం ఉంటుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీ అవలంబించుకోవాలని తెలిపారు. ఇంజనీరింగ్‌లో చేరిన విద్యార్థులు మీ జీవితాలకు ఇదే మంచి పరిణయమని ఇది పూర్తి చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బిటలు వేసుకోవాలనీ పేర్కొన్నారు. అనంతరం విద్యాసంస్థల కార్యదర్శి జె.వి. కృష్ణారావు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యతే మా విద్యాసంస్థకు ఎంతోముఖ్యమని తెలిపారు. వారి భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా నూతన టెక్నాలజీతో పాటు నాణ్యమైన ప్రొఫెసర్లతో ఆధ్యాపకులతో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా క్రమశిక్షణతో ఉన్నప్పుడే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ వేద పూజారి గరుగదాస్, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, అధ్యాపకులు, హెచ్వోడీలు, ఫ్యాకల్టీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్పోర్ట్స్ యూనిఫామ్ నోట్ బుక్స్ పంపిణీ

• మండల విద్యాధికారి వెంకట్..



**దోమ ఆగస్ట్ 13 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐలాబాద్ తండా లో ఎంపీపీస్ ప్రాథమిక పాఠశాలలో టీవీ, స్పోర్ట్స్ యూనిఫామ్, వాటర్ బాటిల్స్, ప్లేట్స్, ప్లే కిడ్స్, నోట్ బుక్స్ వ్యక్తి శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సే మిన్న అని గుర్తెరిగిన మన ఐలాబాద్ తండా వాసి అయినటువంటి నేనవత్ హన్మ్య నాయక్ అల్లుడు అయినటువంటి వర్త్య సురేష్ (మమత) మన పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది.మన తండా వాసి అయినటువంటి అంగోత్ రాజు (పద్మ) విశాల హృదయంతో స్పోర్ట్స్ యూనిఫామ్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో సమయపాలనకు, క్రమశిక్షణ కు మారుపేరు అయినటువంటి అమర్నాథ్ సార్ దేశ భవిష్యత్ తరగతి గదిలో రూపు దిద్దబడుతుంది. కావున విద్యార్థులందరూ క్రమం తప్పక పాఠశాలకు హాజరై చక్కగా విద్యను గడించాలి అని కోరారు. భాషణమే భూషణంగా కలిగి వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత కలిగి వున్న మన మండల విద్యాధికారి వెంకట్ సార్ విద్యార్థులకు , పాఠశాలకు ఎల్లవేళలా తమ సహాయసహకారాలు ప్రోత్సాహం ఉంటాయని, రేపటి పౌరుల భవితవ్యం గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల విద్యాధికారి వెంకట్, దాదాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, సిఆర్‌పి రఘు సింగ్, దాతలు వర్త్య సురేష్, రాజు, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన్ నిర్మాణానికి కనీస సౌకర్యాల కల్పన

• ఎమ్మెల్యే సహకారంతో మూడు విద్యుత్ స్తంభాల ఏర్పాటు
• 2 రోజులలో నీటి సౌకర్యార్థం బోరు ఏర్పాటు
• ఇందు ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు వెల్లడి





**తాండూరు అగస్టు13(జనంసాక్షి):** హిం దూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్య దర్శి పట్లోళ్ళ నర్సిములు ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ శాఖ ఎఈడిఈ తో చర్చించి 3పేస్ కరెంటు వైర్లతో పాటు 3 స్తంబాలను హిందూ ఉత్సవ సమితి స్థలములోకి తీసుకెళ్లి పనులు ప్రారంభించారు. అదే విధంగా మంచినీటి సౌకర్యార్థం రెండు రోజులలో బోరును కూడా వేయనున్నట్లు తెలిపారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణం పనులు స్థానిక శాసనసభ్యులు బి. మనోహ ర్ రెడ్డి సహకారంతో అలాగే నియోజకవర్గ స్థాయి నాయకులు, అధికారులు, హిందూ హైందవ సోదరుల సహాయ సహకారాలతో వెంటనే ప్రారంభిస్తామని హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు వెల్లడించారు.

## భారీ వర్షాల పట్ల జాగ్రతగా ఉండాలి

• తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి



**శామీర్ పేట(జనంసాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శామీర్ పేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి, పోలీస్, విద్యుత్, వైద్య అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న 3 రోజులలో భారీ, అతి భారీ వర్షాలు ఉన్నందున సమీక్షా సమావేశం ఏర్పా టు చేసి వర్షాల సమయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉండే గ్రామాలు, కాలనీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై సమీక్షాలో అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ శ్రీమతి ఎం ఎన్ ఆర్ జ్యోతి మాట్లాడుతూ..భారీ వర్షాలు ఉన్నందున గత వారం రోజుల నుండి పురపాల సంఘ కార్యా లయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పురపాలక సంఘ ప్రజలు ఏ సహాయం కావాలన్న ప్రత్యేక కంట్రోల్ రూం నెంబర్ 9154215668 కి సంప్రదించగలరని, లేదా వాట్సాప్ ద్వారా నైనా ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు.

# ఐటీసీసన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన యాడ్ ఫిలిం రూపకల్పన

**ఖైరతాబాద్, ఆగస్ట్ 13 (జనంసాక్షి) :** రోజూవారీ లంచ్ దినచర్యల్లో తీపి లోటును గుర్తించి, సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ కొత్త యాడ్ ఫిల్మ్ ను విడుదల చేసింది. ఈ స ందర్భంగా ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివి జన్ బిస్కట్స్, కేక్స్ క్లస్టర్ విభాగ చీఫ్ ఆప రేటింగ్ ఆఫీసర్ అలీ హ్యారిస్ షేర్ మాట్లాడుతూ కంపెనీ వారి 'హర్ టిఫిన్‌కి స్వీట్ ఎండింగ్' కాంపైన్‌లో భాగంగాషా రుఖ్ ఖాన్‌ను ఈ యాడ్ చూపిస్తుందన్నా రు. ఇంట్లో లేదా రెస్టారెంట్లలో భోజనాలు తరచుగా డిజర్ట్‌తో ముగుస్తుందని, టిఫిన్‌లో డిజర్ట్ ఉండటం చాలా అరుదు అని సంబంధిత అవగాహన పొందుతూ బ్రాండ్ 'హర్ టిఫిన్‌కి స్వీట్ ఎండింగ్'ని పరిచయం చేసిందన్నారు. ఈ కొత్త ఫిల్మ్ రోజూ వారీ తల్లిదండ్రుల ప్రేమను, డార్క్ ఫాంటసీని నిర్వచించే ఆహ్లాద కరమైన వినోదం తో అద్భుతంగా అల్లుకుందని అన్నారు. ఈ ఫిల్మ్ కనక్షన్, ఆనందాల యొక్క ఈ చిన్న క్షణాలను సంబరం చేస్తుందన్నారు. తమ సిగ్నేచర్ మోల్టెన్ చాకో ఫిల్లింగ్, స్మార్ట్, సింగిల్ సర్వ్ ప్యాకేజింగ్‌తో డార్క్ ఫాంటసీ చాకో ఫిల్స్ ఆధునిక రోజుల టిఫిన్ కోసం రూపొందించ బడిందన్నారు. 'సన్‌ఫీస్ట్‌డార్క్ ఫాంటసీలో, రోజూవారీ క్షణాల్లోకి లాలసత్వం తీసుకురావడానికి తాము గణనీ యమైన పద్ధతుల కోసం తాము ఎల్లప్పుడూ అన్వేషిస్తుంటాం అని, ఈ కాంపైన్‌తో షారుఖ్ ఖాన్ ఈ అంద మైన రుచిక రమైన కథకు ఉదాహరణగా భాగస్వామిగా ఉండటం ఎంతో ఉప యుక్తమన్నారు. డార్క్ ఫాంటసీతో పని చేయడం అంటే ఆ ట్రీట్‌లో లీనమవడం అని ఎఫ్సీబీ ఉల్క నేషనల్ క్రియేటివ్ డైరెక్టర్ సుచిత్ర గహ్లో ట్ తెలిపారు.

# నీలగిరి వార్త రిపోర్టర్ మహేందర్‌కు 10,000 ఆర్థిక సహాయం అందించిన

- ఏమైనా ఇబ్బందులు ఉంటే అండగా ఉంటాము
- నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**మోమిన్ పేట ఆగస్టు 13 (జనంసాక్షి):** గత ఎనిమిది నెలలుగా ఆరోగ్యం పరిస్థితి సరిగ్గా లేక సర్జరీ అయ్యి రెస్ట్ తీసుకుంటున్న నీలగిరి వార్త జిల్లా రిపోర్టర్ మహేందర్ ను కలిసి తన బాగోగులు తెలుసుకొని తన వంతు సహాయంగా చేసి ధైర్యం చెప్పి రావడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్‌తో పాటు ఏక్మామిడి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు పరమేష్ మాట్లాడుతూ. రిపోర్టర్ మహేందర్ పరిస్థితి అర్థం చేసుకొని పెద్ద మనసుతో తనకు తోచిన సహాయంతో పెద్ద మనసు చాటుకున్న కొండలు యాద వ్ అన్నకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. అదేవిధంగా మహేందర్ కు ఎప్పుడైనా ఎలాంటి ఇబ్బంది ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉండి పరిస్థితిని అర్థం చేసుకొని సహాయం చేయడానికి నవాబుపేట మండల నాయ కులు ఎల్ల ప్పుడు కృషి చేస్తారని. వారు పేర్కొన్నారు కొండల్ యాదవ్ మాట్లాడు తూ. భయ పడకుండా ధైర్యంగా ఉండాలని త్వరలో కోలుకొని మళ్ళీ రిపోర్టర్గా వార్తలు రాసి మంచి పేరు తెచ్చుకోవాలని నీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అన్నగా నేను కాంగ్రెస్ నాయకులు మాతోపాటు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్న సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. భీమ్ భరత్ అన్న తో మాట్లాడి త్వరలో అన్ని విధాలుగా నీకు అండగా ఉండే విధంగా



చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య అయినా నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# తీరంగా ర్యాలీలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగష్టు 13 (జనంసాక్షి):** 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నాగోల్ నుండి వన స్థలిపురం కాంప్లెక్స్ వరకు నిర్వహించిన తీరంగా ర్యాలీ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కార్యక్రమం నిర్వహించిదని వారు పేర్కొన్నారు. ఎందరో మహనీయుల పోరా టం వలన మనకు స్వాతంత్రం వచ్చిందని, అందుకే మనం ఈరోజు స్వేచ్ఛగా ఉండగ లుగుతున్నాము అని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గతం లో తీసుకున్న ఒక గొప్ప నిర్ణయం "హర్ ఘర్ తీరంగా" ప్రతి ఇంటిపైన జెండా ఎగరాలి అనే నినా దం తీసుకొచ్చారు అని వారు అన్నారు. మన మందరము మన ఇంటిపై జాతీయ జెం డాను ఎగురవేసి మన దేశభక్తిని చాటి చెప్పవలసిన బాధ్యత మన పైన ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీజేపీ కార్పోరేటర్లు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ

- ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్

**తాండూరు అగస్టు 13(జనంసాక్షి):** ఆర్ ఎస్కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు టై, బెల్ట్ పంపిణీ చేయడం జరిగిం దని ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్దేము ల్ మండలం ఇందూర్ జడ్.పి.హెచ్.ఎస్




ఓపాఠశాల లో అగస్టు 15 పురష్కరించుకుని జూలూరీ రమేష్ బాబుతో కలిసి ఆర్ఎస్కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ విద్యార్థులకు టై, బెల్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వార మొదటి సేవా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడు చదువుకొని పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఆర్ఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేష నల్ వైస్ గవర్నర్ కలిమిచర్ల రమేష్, సోమా శేఖర్ పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాలు లు పాల్గొన్నారు.

## అల్వాల్ శ్రీ బాలాజీ దేవస్థాన హుండీల లెక్కింపు



**అల్వాల్, ఆగస్ట్ 13(జనంసాక్షి):** అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన హుండీలను బుధవారం దేవాదాయశాఖ పరిశీలకుడు కె.మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ లెక్కింపులో రూ.5,00,2 50/- ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు రాజా సంజయ్ గోపాల్ సయించర్, ఆలయ కార్యనిర్వా హణాధికారి మఠం వీరేశం, స్థానిక భక్తులు, ఆలయ సిబ్బంది హుండీల లెక్కింపులో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు ముందుండాలి




**బొంరాస్ పేట, ఆగస్టు 13(జనంసాక్షి):** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు ముందుండాలని ఏర్పుమళ్ళ పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండే పిల్లలను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, పిల్లలతో మత్తు పదార్థాలు తెప్పిం చుకోవడం మానేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, ప్రశాంత్, అంగన్వాడీ టీచర్స్ సుజాత, కారోబార్ సుభాన్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తిరంగా యాత్ర



**మర్పల్లి ఆగస్ట్ 13 (జనంసాక్షి):** దేశ పౌరులైన ప్రతి ఒక్కరికి దేశ భక్తి ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధ వారం మర్పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థిరంగా యాత్ర నిర్వహిం చారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి బసవేశ్వరుని విగ్రహం వరకు యాత్రను చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ సగర్వంగా జాతీయ జెండాను తమ ఇంటిపై ఆవిష్కరణ చేసే వెసులుబాటు చట్ట ంలో ప్రవేశపెట్టి అందరికీ వెసులుబాటును కల్పించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు. దేశం కోసం చిన్న వయస్సులోనే ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ తదితరులను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ యాదవ్ రెడ్డి, శ్రీమంత్ కుమార్, మహేశ్వరీ, మహేష్, సీని యర్ నాయకులు యాదయ్య, శ్రీకాంత్, మధు, శివ, గణేష్, నగేష్, మహేందర్ రెడ్డి, సునీల్ శుభాష్, మనోహర్ పాల్గొన్నారు.

## అల్వాల్‌లో అర్కిడ్స్ పాఠశాల విద్యార్థి కౌన్సిల్ సత్కారం



**అల్వాల్, ఆగస్టు 13 (జనంసాక్షి):** అర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ లో నూతనంగా ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్ సభ్యులకు బుధవారం ఘన సత్కారం నిర్వహించారు. ఆల్వాల్ పరిధి మచ్చబొల్లారం శాఖలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్పై ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు క్రమశిక్షణ, బా ధ్యతతో సమగ్రతతో నాయకత్వం వహించి సమాజానికి సేవ చేయా లని సూచించారు. అనంతరం మార్చ్‌పాస్ట్, బ్యాచ్ పిన్నింగ్ కార్యక్ర మాలు నిర్వహించారు. ఎన్నికైన సభ్యులు పాఠశాల విలువల ను కాపాడుతూ ఆదర్శంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ లీడర్లు, సాంస్కృతిక, క్రీడా కార్యదర్శులను ప్రిన్సి పాల్ కవిత కుమారి అభినందించారు. నిజమైన నాయకత్వం గౌర వంగా, సేవాభావంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆప రేషన్ మేనేజర్ అనూహ్య, నేహా, కో ఆర్డినేటర్, స్పోర్ట్స్ హెడ్ వాజిద్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమ మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ

- బీజేపీ దోమ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం



**దోమ ఆగస్ట్ 13 (జనంసాక్షి):** దోమ మండల బిజెపి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొం దించడానికి తిరంగా ర్యాలీ దాదాపూర్ గ్రామం నుండి మల్లేపల్లి, అయినా పూర్,పాలేపల్లి,దోమ, వరకు బైక్ ర్యాలీ కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల బిజెపి అధ్యక్షులు బొంగు మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి కంకల్ రవీందర్, దోమ మండల ప్రధాన కార్యదర్శి దోమ నర్సింలు,పృట అశోక్, మండల ఉపాధ్యక్షు డు ఎన్‌సత్యం,ఐ శివకుమార్,నీలి శ్రీశైలం, కాశయ్య,వెంకటేష్, యువ నాయకులు శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీధర్,నర్సింలు, వెంకట్, రా ములు,మైపాల్, బొంగు బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ది హిందూ జిఎన్ రావుకు గోల్డ్ మెడల్




**ఖమ్మం (జనంసాక్షి) :** ది హిందూ సీనియర్ ఫోటోగ్రాఫర్ జి ఎన్ రావుకు 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలో ఫోటో జర్నలిజంలో బెస్ట్ ఫోటోగ్రఫీలో గోల్డ్ మెడల్‌తో పాటు క్యాష్ అవార్డ్ గెలుచుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది ఫోటో జర్నలిస్టులు పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఫోటో జర్నలిజం విభాగంలో ఫస్ట్ బెస్ట్ అవార్డును జిఎన్ రావు సాధించారు. ఈ అవార్డును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈనెల 19న ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జనసేన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు చేతుల మీదుగా ఈ అవార్డును విజయవాడలో అందుకోనున్నారు. ఈ సందర్భంగా తను ఎంపిక చేసిన ఫోటోగ్రఫీ కాంటెస్ట్ చైర్మన్ టి శ్రీనివాస్ రెడ్డికి జిఎన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్ఐఈఈతో యస్‌బిఐటి అవగాహన ఒప్పందం



**ఖమ్మం(జనంసాక్షి) :** ప్రముఖ ఎలక్ట్రికల్ సంస్థ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (హెచ్ఐఈఈ) తో ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ ,ఈ.సి.ఈ. విభాగాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్వేర్ రంగానికి భిన్నంగా ఎల్లప్పుడూ స్థిరంగా నిలిచే విభాగం ఎలక్ట్రికల్ అని, ప్రైవేట్ , ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కృష్ణ అభిప్రాయపడ్డారు. హెచ్ఐఈఈ కంపెనీ నైపుణ్యాభివృద్ధిలో భాగంగా యస్.బి.ఐ.టి. ద్వితీయ, తృతీయ చివరి సంవత్సర ఈఈఈ మరియు ఈ.సి.ఈ. విద్యార్థులకు ప్రాక్టికల్ ఆధారిత సదస్సులు, పరిశ్రమల సందర్శన, ప్లేస్మెంట్స్, రియల్ టైమ్ ప్రాజెక్టు, ఎలక్ట్రికల్ ఎంఎస్సి సంస్థలలో ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎలక్ట్రికల్ విభాగంలోని విద్యార్థులను తీర్చిదిద్దటంలో దశాబ్దం పైగా అనుభవం కలిగిన హెచ్ఐఈఈ కంపెనీ తో తమ కళాశాల ఒప్పదం కుదుర్చుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. తద్వారా తమ విద్యార్థులకు వారి కోర్ విభాగంలో మరిన్ని అవకాశాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఎన్.టి.పి.సి., బి.హెచ్.ఈ.ఎల్., ట్రాన్స్కో మరియు జెన్కో వంటి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందగలరని ఈఈఈ విభాగపు అధిపతి డా టి. చరణ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకున్న ఒప్పందం 3 సంవత్సరాలపాటు అమలులో ఉంటుందని ఈ.సి.ఈ విభాగపు అధిపతి డా. కె. అమిత్భందాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐఈఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె. మదన్మోహన్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


## హిమాయత్ సాగర్‌కు వరదతో 4 క్రస్టు గేట్లు ఎత్తివేత



**రాజేంద్రనగర్,ఆగస్టు13(జనంసాక్షి) :** ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి వరద నీరు చేరుతూ హిమాయత్ సాగర్ జలాశయం నిండు కుండల మారింది. జలాశయం లోనికి బుధవారం నాటికి 1761.35 అడుగుల వరకు నీటి మట్టం చేరుకుంది. దీంతో నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి 3850 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు దీంతో జలమండలి అధికారులు, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర దిగువ ప్రాంతాలకు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## కోతికి భయపడి ప్రాణం వదిలిన విద్యార్థిని

విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు





**ఆర్మూర్,ఆగస్టు 13 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కోతులకు భయపడి గాయాలపాలై నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కేజీవీబీ పాఠశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న బోరత్ కావేరి (16) తండ్రి గణేష్ దుబ్బ నిజామాబాద్ కి చెందినవారు. వారం క్రితం వేకువ జామున మూడున్నర గంటలకి కాలకృత్యాలకు వెళ్తున్న సమయంలో అకస్మాత్తుగా కోతులు రావడం వలన భయాందోళనకు గురై మొదటి అంతస్తు భవనం నుండి క్రింద పడగా తలకు బలమైన గాయమైనట్లు తెలిపారు. మొదట చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రాంతంలోని ఎం జె హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నిజామాబాద్ లోని ప్రగతి హాస్పిటల్లో విద్యార్థిని చేర్పించారు. బలమైన గాయాల పాలైన విద్యార్థిని కావేరి బుధవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

### కావేరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధాల నాగరాజు



ఆర్మూర్ పట్టణంలో కస్తూరిబా గాంధీ కళాశాలలో కావేరి అనే విద్యార్థి కోతుల కారణంగా మొదటి అంతస్తు భవనం నుండి దూకి చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమైన విషయమన్నారు. భవనంలోనికి కోతులు రాకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేసి ఉంటే ఈ సంఘటన జరగకపోయేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు,ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, కావేరి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు

**అత్యవసర సమయాల్లో డయల్ 100 : పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (జనంసాక్షి) :** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.



## నార్సింగ్‌లో శిథిలావస్థకు చేరిన ఇండ్ల కూల్చివేత

**రాజేంద్రనగర్,ఆగస్టు13(జనం సాక్షి) :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని శిథిలా వ్యవస్థకు చేరిన ఇండ్ల తో ప్రమాదాలు జరిగి ప్రాణం నష్టం జరగకుండా కూల్చివేయాలని కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కమిషనర్ ఆదేశాలతో టిపిఓ సిబ్బంది ,ఖానాపూర్, మంచి రేవులోని శిథిల వ్యవస్థకు చేరిన మట్టి ఇళ్లను జెసిబి సహాయంతో అధికారులు కూల్చివేశారు.

## ఉద్రిక్తల మధ్య మహనీయుల విగ్రహాల తొలగింపు





**జడ్చర్ల, ఆగస్టు 13 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని సిగ్నల్ గడ్డపై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే, శ్రీకాంతాచారి, కల్వకుర్తి రోడ్డు లో ఉన్న ఇందిరమ్మ, నెహ్రూ విగ్రహాలను బుధవారం ఉద్రిక్తల మధ్య తొలగించారు. జడ్చర్ల పట్టణం మీదుగా 167వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని సిగ్నల్ గడ్డపై ఉన్న విగ్రహాల తొలగింపు అనివార్యం కావడంతో మున్సిపల్ సిబ్బంది భారీ పోలీసు బందోబస్తు మధ్య తొలగించారు. 167వ జాతీయ రహదారి నిర్మాణం, సిగ్నల్ గడ్డ రైల్వే ట్రాక్ పై బ్రిడ్జిల నిర్మాణం, సిగ్నల్ గడ్డ నుండి పాత బజార్ వెళ్లే రోడ్డు నిర్మాణంతో పాటు సిగ్నల్ గడ్డ చౌరస్తా అభివృద్ధిలో భాగంగా విగ్రహాలను తొలగించి అధికారులు మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. రోడ్డు నిర్మాణానంతరం విగ్రహాల ఏర్పాటుకు కుల, దళిత సంఘాల, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నేతలతో చర్చించి అనువైన స్థలాన్ని కేటాయించి విగ్రహాల ఏర్పాటు ప్రక్రియ జరుగుతుందని మున్సిపల్ అధికారులు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి విగ్రహాల తొలగింపుతో ఇప్పటికైనా సిగ్నల్ గడ్డపై రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.